నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023

SURYAPET

పేజీలు : 12
PAGES


## విపక్షం బేజారు

# బీఆర్ఎస్ జోరు

ఎన్నికల రంగంలోకి బీఆర్ఎస్ అభ్యర్థులు



- పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలి
- సూర్యాపేట నియోజకవర్గంలో తొమ్మిదేండ్లలో రూ.7,500 కోట్ల అభివృద్ధి పనులు
- దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- గట్టికల్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

8లో..

# సీఎం కేసీఆర్ పాలనలోనే మరింత అభివృద్ధి

ఇప్పటివరకు చేసింది కొంత మాత్రమేనని, చేయాల్సింది చాలా ఉన్నదని, మరింత అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూర్.ఎస్ మండలం గట్టికల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో తొమ్మిదేండ్లలో రూ.7,500 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టామని, ఒక్క ఓటు ఎంత మార్పు తీసుకొచ్చిందో గుర్తుంచుకోవాలన్నారు. దళితబంధుతో ఎన్నో దళిత కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించాయని, సీఎం కేసీఆర్ ఆదర్శ పాలనకు ఈ పథకం నిదర్శనమని తెలిపారు.

*– ఆత్మకూర్.ఎస్, అక్టోబర్ 12*



గట్టికల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

7లో..

**ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిత్యం సమావేశాలు**

**తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రంగా ముందుకు**

**ఇప్పటికే ఒక విడుత జనంలోకి వెళ్లిన గులాబీ నేతలు**

**కుమ్ములాటలో కాంగ్రెస్.. పత్తాలేని బీజేపీ**

**ఎన్నికల షెడ్యూల్ వచ్చినా ఆ పార్టీల్లో కానరాని హడావుడి**

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల హడావుడి మొదలైంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల కదన రంగంలోకి దిగారు. అంతకుముందే ఒక విడుత జనంలోకి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా గులాబీ శ్రేణుల కార్యక్రమాలు కొనసాగుతుండగా విపక్ష పార్టీల్లో ఆ సందడి కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరుతో కుమ్ములాటలు కొనసాగుతుండగా, బీజేపీలో అభ్యర్థుల కరువు కనిపిస్తున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నది. బీఆర్ఎస్‌లో ఎన్నికల ప్రచారానికి కావాల్సిన ప్రచార రథాలు, పార్టీ జెండాలు సిద్ధం చేసి సభలు, సమావేశాలపై ప్రణాళిక రూపొందించారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సభలు కూడా ఇప్పటికే ఖరారయ్యాయి.

*– సూర్యాపేట, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)*



# అస్థిత్వ వేదికలు ఆత్మగౌరవ భవనాలు




సూర్యాపేట జిల్లా కేంద్రంలో అందుబాటులోకి వచ్చిన శాలివాహన భవనం

- సూర్యాపేట జిల్లాలో కుల, ఉద్యోగ, కార్మిక సంఘాలకు భవనాలు
- ఎన్నో ఏండ్ల కలకు రూపమిచ్చిన మంత్రి జగదీశ్‌రెడ్డి
- ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన పలు కుల సంఘాల భవన్‌లు
- ఇటీవల మరో 19 భవనాలకు శంకుస్థాపన
- మంత్రి వెంటే ఉంటామంటున్న కుల సంఘాల నాయకులు

4లో..

## బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిల నియామకం

బీఆర్ఎస్ ఎన్నికల వ్యూహంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నది. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి ఈ నెల 15 వ తేదీన బీ ఫారం ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. మరోవైపు నియోజకవర్గాల్లో బాధ్యతల పైన దృష్టి సారించింది. గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాలకు ఎన్నికల ఇన్‌చార్జిలుగా సీనియర్ నేతలను నియమిస్తున్నట్లు ప్రకటించారు. నల్లగొండ నియోజకవర్గానికి జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్‌కు రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కోదాడకు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, నాగార్జునసాగర్‌కు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, హుజూర్‌నగర్‌కు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డిలను నియమిస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 12(నమస్తే తెలంగాణ)*



సూర్యాపేట బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న విద్యార్థులు

8లో..

## దసరా సెలవులొచ్చేశాయ్..

బతుకమ్మ, దసరా పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. ఈ నెల 13 నుంచి 25 వరకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు సంతోషంగా ఇంటిబాట పట్టారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సొంత గ్రామాలకు బయలుదేరారు. దాంతో బస్టాండ్లు కిటకిటలాడాయి.

*– సూర్యాపేట నమస్తేతెలంగాణ, ఫొటోగ్రాఫర్*